డ్రైనేజీలో రసాయనాలు వదిలితే కఠిన చర్యలు

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జెడ్సీ పంకజ

చర్లపల్లి/ కాప్రా, జనవరి 11: భూగర్భ డ్రైనేజీలో రసాయనాలను వదిలిన వారిని గుర్తించి తగుచర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని వెంకట్‌రెడ్డినగర్, మధుసూదన్‌రెడ్డినగర్, అయ్యప్పకాలనీ తదితర ప్రాంతాలలో ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ, వివిధ విభాగాల అధికారులతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పేలుడు ఘటనపై విచారించి తగుచర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ పంకజ పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ అదేశాల మేరకు చర్లపల్లి డివిజన్‌లో పర్యటించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ కమిషనర్ ముకుంద్‌రెడ్డి, ఈఈ హిరాలాల్, ఏఈ స్వరూప, వివిధ విభాగాల అధికారులు, చర్లపల్లి ఐలా అధికారులు, పీసీబీ అధికారులతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

వెంకట్‌రెడ్డినగర్‌లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జోనల్ కమిషనర్ పంకజ, సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద్ రెడ్డి

❖ ఇందిరానగర్ ఫేజ్-2 కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్ ఆవిష్కరణ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు పంజరి ప్రవీణ్, కాలనీ అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, సెక్రటరీ కాళీ, సతీష్, అలీముద్దీన్, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ డేటా కేంద్రం తనిఖీ

ఉప్పల్, జనవరి 11 : ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలోని ప్రజాపాలన దరఖాస్తుల డేటా కేంద్రాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఆరు గ్యారంటీలలో భాగంగా చేపడుతున్న దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీసీ శ్రీనివాస్, నేతలు ఆకుల మహేందర్, అన్న బాలకృష్ణ, కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

చెరువుల సుందరీకరణకు చర్యలు : ఎమ్మెల్యే మర్రి

కొత్త చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జనవరి 11 : మల్కాజిగిరి నియోజకవర్గంలోని చెరువులను సుందరీకరించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మచ్చ బొల్లారంలోని కొత్త చెరువును ఇరిగేషన్ అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కొత్త చెరువులో పెరుకు పోయిన గుర్రపు డెక్కను యుద్ధప్రాతిపదికన తొలగిస్తామని అన్నారు. చెరువు స్థలాలు కబ్జాకాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ పవన్, నాక్ డీఈ మణికంఠ, నాయకులు డోలి రమేశ్, ఢిల్లీ పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల పంపిణీ

సోమారం గ్రామంలో నిర్వహించిన శోభయాత్ర

మేడ్చల్ రూరల్, జనవరి 11: అయోధ్య తీర్థక్షేత్ర పూజిత అకింతలను మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు విశ్వశాంతి కొండల్‌రెడ్డి, రవి, చంద్రశేఖర్, కో ఆప్షన్ సభ్యుడు రమేశ్ యాదవ్, నాయకులు నాగేందర్‌రెడ్డి, కొండల్ రెడ్డి, వెంకటేశ్ యాదవ్, కృష్ణ, పుష్ప మల్లారెడ్డి, ఉపేందర్, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

సైనిక్‌విహార్‌లో..

మల్కాజిగిరి : అల్వాల్ సర్కిల్ సైనిక్‌విహార్‌లో గురువారం ఇంటింటికీ అయోధ్య శ్రీరాముడి అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల దుర్గారావు, శ్రీకాంత్, నర్సింహరావు, గణేశ్, నరేందర్, నాగన్న, పోచయ్య, సాయి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

కాప్రా, జనవరి 11: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ మంగాపురంకాలనీలోని శ్రీషిరిడీసాయిబాబా ఆలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు జి.శ్రీనివాస్‌రెడ్డి, గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకుడు జంపాల్‌రెడ్డి, ఆలయకమిటీ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ఉప్పల్, జనవరి 11 : ఉప్పల్ డివిజన్‌లోని న్యూభరత్‌నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను గురువారం కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. సుధాకర్‌శెట్టి, శేఖర్, ప్రభాకర్, లింగంపల్లి రామకృష్ణ, శేఖర్‌రెడ్డి, వెంకటేశ్, లక్ష్మణ్, రాజేందర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ముత్యంగారి రామ్, వేముల దుర్గారెడ్డి, రామ్, హరిశంకర్ పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై అవగాహన సదస్సు

శామీర్‌పేట, జనవరి 11 : మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమాలపై అవగాహన కలిగి ఉండాలని మేడ్చల్ జిల్లా జెండర్ స్పెషలిస్ట్ వాసవి, సవిత అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు తూంకుంట మున్సిపాలిటీ పోతాయిపల్లిలో గురువారం మహిళా సాధికారతపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఉచితవైద్య శిబిరం

బోడుప్పల్, జనవరి 11 : బోడుప్పల్‌లోని అనఘాపురి కాలనీలో అభయ మల్టీ స్పెషాలిటీ దవాఖాన అధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సదాశివ, రాంరెడ్డి, కృష్ణ, సత్యనారాయణ, బాలరాజు, సుధాకర్‌రెడ్డి, ఆభయ దవాఖాన వైద్యులు డా.క్రాంతి, జహంగీర్, సిబ్బంది సునీత, శైలజ, జనహిత ట్రస్ట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

అన్‌లైన్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలి

మేడ్చల్ అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

నాగారం చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డితో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అభిషేక్

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 11 : ప్రజాపాలన దరఖాస్తుల అన్‌లైన్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య అన్నారు. గురువారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని కేజీఆర్ కాలేజీలో జరుగుతున్న అన్‌లైన్ నమోదును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపాలిటీలోని రాంపల్లి వార్డు కార్యాలయంలో ఉన్న బస్తీ దవాఖానను సందర్శించారు. అర్బన్ యూపీహెచ్‌సీ కోసం స్థలాన్ని కేటాయించాలని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అదనపు కలెక్టర్‌ను కోరారు. వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, కమిషనర్ రాజేందర్‌కుమార్, మేనేజర్ చంద్రశేఖర్, కౌన్సిలర్ నాగేశ్ గౌడ్, పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్

రజక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ఉప్పల్, జనవరి 11 : చిలుకానగర్ వార్డు కార్యాలయంలో రజక సంఘం సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొల్లూరి సాంబరాజు, రాజు, కనకరాజు, మల్లేశ్, సాయికిరణ్, రాకేశ్, శ్రీనివాస్, రాజు, బాలరాజు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు డాక్టరేట్

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 11 : గురునానక్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్ జేఎన్‌టీయూ నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. మండల పరిధి చౌదరిగూడకు చెందిన ప్రొఫెసర్ శ్రీనివాస్ ఐఎస్‌టీఎస్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల రాజమండ్రి ప్రిన్సిపల్ వై.రాజశ్రీ రావు మార్గదర్శకత్వంలో వీఎల్ఎస్ఐలో అన్ ఫాస్టర్ అండ్ పవర్ ఎఫెసైట్ మల్టీ ప్లేయర్ ఫర్ డిజిటర్ సిస్టమ్ అనే థిసిస్‌తో చేపట్టిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించినట్లు చెప్పారు.

రైలుకింద పడి వ్యక్తి మృతి

మేడ్చల్, జనవరి 11 : మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం జైతురాం తండాకు చెందిన మలావత్ అనిల్(30) 9వ తేదీన ఇంట్లో గొడవ పడి, చెప్పకుండా బయటకు వచ్చాడు. బుధవారం ఉదయం డబిల్‌పూర్ గ్రామ సమీపంలో రైలు కింద పడి మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి విక్రేత అరెస్టు

జవహర్‌నగర్, జనవరి 11: జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధి సీఆర్‌పీఎఫ్ మల్లెగూడలో గంజాయి విక్రయిస్తున్న శ్రీపురం వేణుగోపాల్(28)ని జవహర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేసి, 250గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ సీతారాం తెలిపారు.

పాలిటెక్నిక్ కళాశాలలో ముగిసిన రాష్ట్రస్థాయి క్రీడలు

రామంతాపూర్, జనవరి 11 : రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ స్పోర్ట్స్ గురువారం ముగిశాయి. వాలీబాల్, కబడ్డీ, పోటీలలో అనురాగ్ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. జీపీటీ మాసాబ్ టాంక్ విద్యార్థులు రన్నర్‌గా నిలిచారు. ఖోఖోలో వరంగల్, రన్నర్‌గా మహబూబ్‌నగర్ విద్యార్థులు నిలిచారు. అనంతరం విజేతలకు ప్రిన్సిపల్ వినయ్‌కుమార్ బహుమతులు అందజేశారు.

టీయూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కీసర, జనవరి 11 : తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) మేడ్చల్ జిల్లా నూతన సంవత్సరం క్యాలెండర్‌ను జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా విద్యాధికారి విజయకుమారి, జిల్లా ట్రెజరి అధికారి యాదగిరి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రామినేని వెంకటేశ్వర్లు, ఊరేళ్ల విఠల్, ఉపాధ్యాయ సంఘాల నేతలు టి.మోహన్‌బాబు, శివకృష్ణ, పి.శ్రీనివాస్, రూహి, రాజు, ఉమ్లానాయక్, భాషయ్య, యాదగిరిరావు, వినయ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

నేరేడ్‌మెట్, జనవరి 11 : ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రతి ఒక్కరూ చిన్నతనం నుంచే అవగాహన పెంచుకోవాలని మల్కాజిగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ తెలిపారు. గురువారం గౌతంనగర్ డివిజన్ జ్యోతినగర్‌లోని లిల్లీ మోడల్ స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సయ్యద్, ఏవీ స్వామి, ఎస్ఐలు రవి, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

దవాఖాన నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలి

మల్కాజిగిరి, జనవరి 11: అల్వాల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణపనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వీరయ్య, అరుణ్, మల్లేశ్, సాయిరామ్, సంజీవరెడ్డి, పరమేశ్, జార్జి, గిరి, ప్రశాంత్, ప్రేమ్, అరుణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీని కూల్చివేయాలని డీపీవోకు ఫిర్యాదు

మేడ్చల్, జనవరి 11 : మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన అక్రమ ప్రహరీ నిర్మాణాన్ని కూల్చివేయాలని ఉప సర్పంచ్ పెంటమ్మతో పాటు ఏడుగురు వార్డు సభ్యులు జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. 439 సర్వే నంబర్‌లో మకుట డెవలప్స్ పేరుతో గ్రామ పంచాయతీ అనుమతితో వెంచర్ చేశారని తెలిపారు. ఆ వెంచర్‌లో చుట్టూ నిబంధనలకు విరుద్ధంగా ప్రజలకు ఉపయోగపడాల్సిన రోడ్డును మూసివేస్తూ ప్రహరీని నిర్మించారన్నారు. అందులో డ్యూప్లెక్స్ విల్లాలను నిర్మించి, గేటెడ్ కమ్యూనిటీ పేరుతో విక్రయాలు జరుపుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై గత నెల 21న పంచాయతీ కార్యదర్శికి, ఈ నెల 8న ప్రజా దర్బార్‌లో ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని తెలిపారు. విచారణ జరిపి, వెంటనే ప్రహరీని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

విశ్వకర్మ యోజనతో వృత్తిదారులకు ఆర్థిక చేయూత

కాప్రా సర్కిల్ ఎస్ఎఫ్‌ఏ మంజూలను అభినందిస్తున్న జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్‌రాస్

గ్రంథాలయంలో అదనపు కలెక్టర్ తనిఖీలు

ఘట్‌కేసర్, జనవరి 11 : ఘట్‌కేసర్‌లోని గ్రంథాలయంలో పాఠకులకు కావాల్సిన సౌకర్యాలను మెరుగు పర్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య సంబంధిత గ్రంథాలయ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఘట్‌కేసర్‌లోని గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన రూ.50 లక్షలతో జరుగుతున్న అభివృద్ధి పనులను, పాఠకులకు అందుతున్న సౌకర్యాలు, కావాల్సిన మరిన్ని వసతులు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కమిషనర్ ఎండీ సాబేర్ అలీ, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

రామంతాపూర్‌లో డ్రైనేజీ సమస్యలపై జలమండలి జీఎంతో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ జ్యోత్స్నానాగేశ్వర్‌రావు

రామంతాపూర్, జనవరి 11 : రామంతాపూర్ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ డీమార్టు బ్యాక్ సైడ్ లైన్, మెట్ల గల్లీ వద్ద డ్రైనేజీ సమస్య ఏర్పడటంతో స్థానికుల ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించిన మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు కాలనీలలో పర్యటించి గురువారం జలమండలి అధికారులను కలిసి సమస్యను వివరించారు. కొత్త పైప్‌లైన్ వేయడం ద్వారా సమస్య పరిష్కారం అవుతుందని అధికారులకు తెలిపారు. శ్రీనగర్ కాలనీ నుంచి శేఖర్ బస్తీవరకు బకెట్ మిషన్‌తో పేరుక పోయిన చెత్తను తొలగించాలని కోరారు. స్పందించిన జీఎం సాధ్యమైనంత త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, సంపత్‌రావు, ఆలె రమేశ్, మున్న, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప సన్నిధి షెడ్డు కూల్చివేత

మూడుచింతలపల్లి తానీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న దృశ్యం

శామీర్‌పేట, జనవరి 11 : అయ్యప్ప సన్నిధి షెడ్ కూల్చివేతపై అయ్యప్ప మాలాధారణ స్వాములు ఆందోళన చేపట్టారు. మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని సర్వే నంబర్ 22లో అయ్యప్ప మాలాధారణ స్వాముల సన్నిధి కోసం తాత్కాలిక షెడ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. షెడ్డును అక్రమంగా నిర్మించారని రెవెన్యూ అధికారులు కూల్చి వేశారు. దీంతో స్వాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఆర్ఐ రాఘవను వివరణ కోరగా ప్రభుత్వ భూమిలో ఎలాంటి కబ్జాలు, నిర్మాణాలు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు.

జవహర్‌నగర్‌లో వడ్డె ఓబన్న జయంతి

ఓబన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మహనీయుల కమిటీ ప్రతినిధులు

జవహర్‌నగర్, జనవరి 11 : జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధి చెన్నాపురంలో జవహర్‌నగర్ వడ్డె ఓబన్న సంఘం ఆధ్వర్యంలో వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లపు రవి, చిత్రసుబ్రమణ్యం, కుతాడి సాయి, దమ్మాయిగూడ కౌన్సిలర్ సరితా, వెంకటేశ్, పద్మారావు, శ్రీనివాస్, నగేశ్, జవహర్‌నగర్ వడ్డెర ఓబన్న సంఘం నాయకులు పాల్గొన్నారు.

జంతు సంరక్షణపై అవగాహన

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 11: మూగజీవుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డా.పి.శేఖర్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జంతు సంరక్షణ, చట్టాలు, నియమాలు, నిబంధనలపై పశువైద్యాధికారులు, సహాయ సంచాలకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంతు సంరక్షణ సంఘం సభ్యులు ఆచార్య, దినేశ్, హరీశ్, తదితరులు పాల్గొన్నారు.

14న గోదాదేవి కల్యాణం

కీసర, జనవరి 11 : కీసర మండలం చీర్యాల్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఈనెల 14న గోదాదేవి కల్యాణ నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణగౌడ్ తెలిపారు.

నేడు నేషనల్ యూత్ డే

కీసర/మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 11 : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా దేవరయాంజల్‌లోని వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో శుక్రవారం నేషనల్ యూత్ డే వేడుకలను నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి బి.బలరామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాలలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లను అందజేస్తామని, ప్రజలు, యువత, బాల, బాలికలు ఉదయం 11 గంటలలోపు రావాలని అన్నారు. అదేవిధంగా కీసర మండలం భోగారంలోని హనుమాన్ టెంపుల్ వద్ద శుక్రవారం ఉదయం 7.30గంటలకు నేషనల్ యూత్ డే నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 11 : సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని ఘట్‌కేసర్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధి అవుషాపూర్‌లోని వీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో సైబర్ క్రైమ్‌లు, సైబర్ స్టాకింగ్, ర్యాగింగ్, డ్రగ్స్ దుర్వినియోగంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సైటెక్ ల్యాబ్స్ సీఈవో సందీప్, ఎస్సైలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మీ కోసం మేమున్నాం.. ధైర్యంగా వెళ్లిరండి..!

మల్కాజిగిరి డీసీపీ పి.పద్మజారెడ్డి

నేరేడ్‌మెట్, జనవరి 11 : మీ కోసం మేమున్నాం.. ధైర్యంగా ఊర్లకు వెళ్లిరండి.. అని మల్కాజిగిరి జోన్ డీసీపీ పి.పద్మజా రెడ్డి ప్రజలకు సూచించారు. సంక్రాంతి సందర్భంగా కాలనీల్లో గస్తీ పెంచామని తెలిపారు. పాత నేరస్తులు, ఇటీవల జైళ్ల నుంచి బయటకు వచ్చిన వారి కార్యకలాపాలను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ అనుమానితులను పట్టుకొని నేర నియంత్రనకు చర్యలు చేపట్టామన్నారు. సంక్రాంతి పండుగకు సొంత ఊర్లకు వెళ్లే వారు సోలీసుల సూచనలు పాటిస్తూ ధైర్యంగా వెళ్లిరావాలన్నారు. మీ కోసం పోలీస్ సిబ్బంది 24/7 ఆప్రమత్తంగా ఉంటుందని చెప్పారు. రాత్రి వేళల్లో గట్టి పటిష్ట నిఘాను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. క్రైమ్ స్పాట్స్‌లో కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా పెట్టామని, ప్రజలు సైతం తమ ప్రాంతంలో కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజల నుంచి వస్తున్న ప్రతి ఫిర్యాదుపై సత్వరమే స్పందించాలని సిబ్బందికి సూచించారు.

కాలనీల్లో ముగ్గుల పోటీలు

చర్లపల్లి డివిజన్ మహాలక్ష్మినగర్‌లో బీఎంఎస్ న్యూట్రిషన్ మహేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలు

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 11 : నాగారం మున్సిపాలిటీ 17వ వార్డు సత్యనారాయణ కాలనీలో గురువారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి బహుమతులు అందజేశారు. వైస్ చైర్మన్ మల్లేశ్‌యాదవ్, కౌన్సిలర్ లావణ్య, నాయకులు శ్రీనివాస్, రాహుల్ రెడ్డి, కాలనీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

'మహా బోధి' కాలనీలో..

మల్కాజిగిరి, జనవరి 11 : అల్వాల్ సర్కిల్ వెంకటాపురంలోని మహా బోధి హైస్కూల్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. కరస్పాండెంట్ డాక్టర్ వెన్నెల, ప్రిన్సిపల్ నాగభవాని, సలహాదారు రాము, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దుచేయాలి

ఉప్పల్, జనవరి 11 : ఉప్పల్ లారీ డ్రైవర్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వంగూరు రాములు, సర్కిల్ కార్యదర్శి జె.వెంకన్న, హీరాలాల్, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో విద్యార్థులు రాణించాలి

మల్కాజిగిరి, జనవరి 11: పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ప్రాధానోపాధ్యాయుడు మురళీకృష్ణ అన్నారు. గురువారం మచ్చబొల్లారం డివిజన్ కౌకుర్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కన్నయా ఫౌండేష్ ఆధ్వర్యంలో ఫిజిక్స్, బయాలజీ, సైన్స్‌లో క్విజ్, రంగోళీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి చిరంజీవి, టీచర్లు సంగీత, రవీందర్ రెడ్డి, జ్యోతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

యువకులు రక్తం దానం చేసి తలసేమియా వ్యాధిగ్రస్తులు, ప్రమాదంలో గాయపడినవారి ప్రాణాలను కాపాడాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం దుండిగల్‌లోని అరుంధతి దవాఖానలో ఆయన రక్తదానం చేశారు.

- మల్కాజిగిరి, జనవరి 11

గురుకుల ప్రవేశాలకు గడువు పొడిగింపు

కీసర, జనవరి 11 : 2024-25 విద్యా సంపత్సరానికి సంబంధించి ఎస్టీ, ఎస్సీ, బీసీ గురుకుల్లో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు గడువును ఈనెల 20 వరకు పొడిగించినట్లు మహాత్మ జ్యోతిబా ఫూలే గురుకుల పాఠశాల అంకిరెడ్డిపల్లి ప్రిన్సిపాల్ రాజమణి తెలిపారు. వివరాలకు 180042545678 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

బాల కార్మికుడి గుర్తింపు

మేడ్చల్, జనవరి 11 : బాలల పరిరక్షణ సంస్థ మేడ్చల్ జిల్లా శాఖ అధికారి నరేశ్ మేడ్చల్ పోలీసుల సహకారంతో గురువారం మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బండమాదారం, నూతన్‌కల్ గ్రామాల్లో స్మైల్ ఎక్స్ కార్యక్రమంలో భాగంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నూతన్‌కల్ గ్రామ పరిధిలో ఉన్న బాలాజీ పౌల్ట్రిక్ ఫాంలో 16 ఏండ్ల మైనర్ బాలుడు పని చేస్తున్నట్లు గుర్తించామని సీఐ నర్సింహా రెడ్డి తెలిపారు.

మహిళ అదృశ్యం

మేడ్చల్, జనవరి 11 : సూర్యపేట జిల్లా మద్దిరాలకు చెందిన కుచారం శ్రీనివాస్ భార్య కుచారం రాణి(22)తో కలిసి మేడ్చల్ పట్టణ పరిధిలోని గోకుల్‌నగర్‌లో నివాసముంటున్నాడు. బుధవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో రాణి ఫోన్‌కు గుర్తు తెలియని నంబర్ నుంచి ఫోన్ రావడంతో భార్యాభర్తల మధ్య గొ